ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 20 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 4



# గిరిజన విద్యాభివృద్ధి కోసం పటిష్ట చర్యలు చేపట్టాలి

ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు తెరిచే నాటికి మరమ్మత్తులు పూర్తి చేయాలి

విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

ఐటీడీఏ పిఓ ప్రతీక్ జైన్



2లో

# జన జాతరకు భారీగా తరలిన భద్రాద్రి కాంగ్రెస్ శ్రేణులు

నూతనోత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు

స్థానిక నేతలను సమన్వయ పరిచిన తెల్లం



3లో




# విధుల పట్ల... నిర్లక్ష్యమేలా కార్మికుడా..!

- మస్టర్లు పడి వ్యక్తిగత పనుల్లో సింగరేణి కార్మికులు..?
- వేతనానికి న్యాయం చేయని సింగరేణి కార్మికులు
- విధుల్లో కనిపించని ఆ కార్మికులు
- జేకే 5 ఓసిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
- ఉన్నతాధికారులు చొరవ చూపుతేనే సాధ్యం
- సహకరిస్తున్న అధికారులపైనా చర్యలు తీసుకోవడం సాధ్యమేనా..?

2 లో

పెట్టేవాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్న కడుపునిండా పెడతాడనే నానుడి మాట సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జేకే 5 ఓసిని చూస్తే నిజామనేది తెలుస్తుంది. మనం చేసే పనికి తగ్గ వేతనం ఇస్తుంటే కనీసం ఆ వృత్తికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంటుంది. కానీ అవన్నీ జాన్తానై అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆ కార్మికులకు పరిపాటిగా మారిందనే విమర్శలు లేకపోలేదు. మస్టర్ పడ్డామా... తమ వ్యక్తిగత పనులకు వెళ్ళామా అనే విధంగా ఉండడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

■ ఇల్లందు, ప్రజాజ్యోతి

# విధుల పట్ల నిర్లక్ష్యమేలా కార్మికుడా...!

**ఇల్లందు, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:** పెట్టేవాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్న కడుపునిండా పెడతాడనే నానుడి మాట సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జేకే 5 ఓసిని చూస్తే నిజామనేది తెలుస్తుంది. మనం చేసే పనికి తగ్గ వేతనం ఇస్తుంటే కనీసం ఆ వృత్తికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంటుంది. కానీ అవన్నీ జాన్తానై అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆ కార్మికులకు పరిపాటిగా మారిందనే విమర్శలు లేకపోలేదు. మస్టర్ పడ్డామా... తమ వ్యక్తిగత పనులకు వెళ్ళామా అనే విదంగా ఉండడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రూ. వేలల్లో వేతనాలు తీసుకోవడంతో పాటు మరెన్నో సదుపాయాలు పొందుతూ ఎలా చేయడం ఏమీటో తెలియని పరిస్థితి. కానీ ఇంతలా జరుగుతున్న సంబంధిత అధికారులకు తెలియ కుండా జరుగుతుందంటే పొరపాటే. కార్మికులు మస్టర్లు పడి వెళ్తున్న ఘటనపై గతంలో కొంతమందిపై చర్యలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇంతలా జరుగుతున్న తతంగం చాలా ఆలస్యంగా వెలుగు లోకి రావడం విశేషం. అంటే మస్టర్లు పడి వారు వ్యక్తిగత పన్ను నిమిత్తం బయటకు వెళ్తున్న వెళ్తున్న వారి మాదిరి గానే మిగతా కార్మికులు సైతం అవ



(ఫైల్‌ఫోటో)

కాశం ఇవ్వాలని ప్రయ త్నాలు చేయడంతో దానికి సాను కూల స్పందన రాకపోవడంతో బయటకు పొక్కినట్లు సమాచారం. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాలో కార్మికులు ఇలా వ్యవహ రించడం పట్ల మిగిలిన కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనాస్థానిక అధికారులతో పాటు, ఉన్నతాధికారులు మస్టర్లు పడి తమ వ్యక్తిగత పనుల కోసం వెళ్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించా లని, సదరు కార్మికులకు సహకరి స్తున్న స్థానిక అధికారులపై శాఖ పర మైన చర్యలు తీసుకోవాలని పలు వురు కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# గిరిజన విద్యాభివృద్ధి కోసం పటిష్ట చర్యలు చేపట్టాలి

**భద్రాచలం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు తిరిగి పాఠశాలలు తెరిచే నాటికి ఏమైనా మరమ్మత్తులు ఉంటే చేయించే విధంగా సంబంధిత ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యను పటిష్టంగా అమలు చేయడానికి అలాగే విద్యాభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టి సారించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించుట కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన అన్నారు. అందుకు ఏటీడీవో పరిధిలోని పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థుల హాజరు శాతం 100% ఉండేలా హెచ్ఎంలతోపాటు ప్రత్యేక అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా డార్మెటరీ రూములపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ పాఠశాలలోనైనా డార్మెటరీ రూములు పాడైపోతే వెంటనే మరమ్మతులు చేయించాలని అన్నారు. మరుగుదొడ్ల టాయిలెట్ రూమ్స్ ఎన్ని పని చేస్తున్నవి, మరమ్మత్తులో ఉన్నవి వాటికి సంబంధించిన వివరాలు త్వరగా తెప్పించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు. ప్రతి పాఠశాలలో టాయిలెట్స్ రూమ్స్ మాత్రం పిల్లలకు పనికొచ్చే విధంగా తీర్చిదిద్దాలని, 12 జూన్ లోగా డార్మెటు రూములు మంచిగా ఉండాలని అలాగే మంచాలు, డైనింగ్ హాల్స్ ,లాబరేటరీలు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, అన్ని సక్రమంగా సమకూర్చాలని అన్నారు. పాఠశాలల్లో పనికిరాని స్క్రాప్ కు సంబంధించిన వస్తువులు ఏమైనా ఉంటే సబ్ డివిజన్ కమిటీ ద్వారా వాటిని పరిశీలించి తొలగించాలని అన్నారు. అలాగే ప్రత్యేక అధికారులు పాఠశాలలకు వైట్ వాష్ మరియు ఫ్లోరింగ్



రిపేరింగ్ మంచాలు కటింగ్ చేయించి విద్యార్థులందరికీ అందే విధంగా చూడాలని అన్నారు. డార్మెటరీ మంచిగా చేయించిన తర్వాత వాటి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే అవి పాడైపోయినట్టు తన దృష్టికి వస్తే సంబంధిత వార్డెన్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా వారికి కేటాయించిన పాఠశాలలకు సందర్శిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్ బాబు, ఉద్యానవన అధికారి అశోక్ కుమార్, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, జేడియం హరికృష్ణ, ఏటీడీవోలు మరియు జి సి డి ఓ, డి ఇ లు, ఏఈలు పాల్గొన్నారు.

# ఐఎన్‌టీయూసీ మహాసభను విజయవంతం చేయండి

**కొత్తగూడెం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి** ఈ నెల 21న గోదావరిఖని బృందావన్ గార్డెన్‌లో జరిగే ఐఎన్‌టీయూసీ మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ. రజాక్ కోరారు. శుక్రవారం జరిగిన సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు బి. సంజీవరెడ్డి, సెక్రటరీ బి. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో మంత్రులు , శాసనసభ్యులు పాల్గొంటారన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, సింగరేణి కార్మికుల సమస్యలపై చర్చిస్తారన్నారు. ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు భీముడు, చిలక రాజయ్య, ఎండీ. సత్తార్ పాష, శనగరపు కుమార్ స్వామి, డి. శంకర్ బాబు, సాగర్, గోల్కొండ నవీన్, సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, కల్వల శ్రీనివాస్, గుగ్గల శ్రీనివాస్, సతీష్ బీఆర్ఎస్ నాయకులు రాజు, కొప్పుల కుమార్, వెంకటేశ్వర్లు, జి. శంకర్,శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, దూలం ప్రవీణ్, సత్యనారాయణ, క్రాంతి, వెంకట్, నాగేశ్వరావు ,రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణవ్ శర్మ నేతృత్వంలో ఐటిసి కర్మాగారం అభివృద్ధి చెందాలి

**- రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ డా.బుసిరెడ్డి శంకర్ రెడ్డి**

*బూర్గంపహాడ్, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:* ఐటిసి లిమిటెడ్ పిఎస్పిడి యూనిట్ కర్మాగారానికి నూతన అధినేతగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ ని ఐటిసి–పిఎస్పిడి కర్మాగార శ్రేయోభిలాషి మరియు తెలంగాణా రాష్ట్ర మరియూ ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు ప్రకాశం జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ డా. బుసిరెడ్డి శంకర్ రెడ్డి



మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. శ్రీ ప్రణవ్ శర్మ ను భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామి వారి దృశ్యాలువతో సత్కరించి అభినందనలు తెలియజేసిన ఐ.టి.సి–పి ఎస్.పి.డి కర్మాగార శ్రేయోభిలాషి, రెండు తెలుగు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ డా.బుసిరెడ్డి శంకర్ రెడ్డి సన్మానించారు. ప్రణవ్ శర్మ నేతృత్వంలో కర్మాగారం మరింత అభివృద్ధి చెందాలని, మరింతగా విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కలుగాలని అభిలాషించారు.

# జన జాతరకు భారీగా తరలిన భద్రాద్రి కాంగ్రెస్ శ్రేణులు

**- నూతనోత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు**
**- స్థానిక నేతలను సమన్వయపరిచిన తెల్లం**

*భద్రాచలం, 19 ఏప్రిల్, ప్రజాజ్యోతి:* మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నేతృత్వంలో శుక్రవారం మానుకోటలో జరిగిన జన జాతర భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు విశేష సంఖ్యలో తరలి హాజరయ్యారు. గత రెండు రోజులుగా భద్రాచలం పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులతో సమావేశాలు నిర్వహించిన డాక్టర్ తెల్లం వెంకటరావు ఆ దిశగా సఫలీకృతుడయ్యారనే చెప్పవచ్చు. ఆయన సీనియర్ నాయకులను కలిసి సమిష్టిగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేద్దామని కోరడంతో సరేనన్న నాయకులు తమ



వంతుగా భారీగా జన సమీకరణ చేసి 150 కార్లలో జన జాతర బహిరంగ సభకు హాజర య్యారు. టి పి సి సి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ లీడర్ల ను సమన్వయపరచి పోరిక బలరాం నాయక్ విజయానికి బాటలు వేసే దిశగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తన రాజకీయ చతురతను ఉపయోగిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుండి కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు, పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకొని ఎంతో ఉత్సాహంగా మహబూబాబాద్ కు తరలి వెళ్లారు. ఈ ఉత్సాహం చూస్తుంటే భద్రాచలం నియోజ కవ ర్గంలో బలరాముడికి అత్యధిక మెజా ర్టీ రావడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతు న్నారు. భద్రా చలంలో సుదీర్ఘ రాజ కీయ అనుభ వం ఉన్న బుడగం శ్రీని వాస్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, సరెళ్ళ నరేష్ వంటి నాయకుల సమ న్వయం చేసుకుం టూ పనిచేస్తే రాను న్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ విజయం కోసం కృషి చేస్తే గెలుపు తథ్యమని పార్టీ వర్గాలు అభిప్రాయపడు తున్నాయి.



# ప్రమాదవశాత్తు మొక్కజొన్న చేను దగ్ధం

*గుండాల, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి*



గుండాల మండలంలోని పోతిరెడ్డిగూడెంలో ఆరుగాలం కష్టపడి శ్రమించి చేతికందిన మొక్కజొన్న చైన్లు సుమారు 25 ఎకరాలు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యాయి. సుమారు 6 లక్షల పంట నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోయారు. శుక్రవారం మధ్యాహ్నం ఎండ సమయం లో ప్రమాదం కారణంగా చైన్లు దగ్ధమయ్యాయి. పోతిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఊకె చిన్న పగడయ్య, జోగా సారయ్య, యోగా రవీందర్, పెండెకట్ల పెంటయ్య, ఓకే నరసయ్య, పూణె మోహన్ రావు, ఈసం పాపమ్మ చైన్లు అగ్నికి దగ్ధమయ్యాయి. ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ శాఖ తక్షణమే స్పందించి సర్వే నిర్వహించి పంట నష్టం అందించాలని రైతులు కోరుతున్నారు. ప్రమాదవశాత్తు నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జడ్పిటిసి వాగబోయిన రామక్క, ఎంపీపీ ముక్తి సత్యం, మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అక్రమాలను వ్యతిరేకిస్తే ఆదివాసి నాయకులపై హత్యకు పాల్పడతారా?

*భద్రాచలం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి*



కన్నాయిగూడెం ఎంపీటీసీ వర్సా బాలకృష్ణ అత్యంత దారుణంగా, కిరాత కంగా హత్యకు గురవడం బాధాకరమని ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాచ లం కమిటీ సభ్యులు ప్రకటనలో పేర్కొన్నారు. అతి చిన్న వయసులోనే ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లో ప్రవేశించి, ఎంపిటిసిగా ఎన్నికై, ప్రజా ప్రతినిధిగా కొనసాగుతూ యువకులకు ఎంతో ఆదర్శంగా నిలిచారని, వారి ఎదుగుదలను ఓర్వలేకనే కొంతమంది రాజకీయ ప్రత్యర్థులు చేసిన హత్యగా ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా కొల్లగొడుతున్నా కొందరి గిరిజనేతరులను ముక్కు సూటిగా ప్రశ్నిస్తూ రాజకీయ ప్రత్యర్థుల తో కలిసి చేసిన హత్యగా భావిస్తు, వర్సా బాలకృష్ణ హత్యను భద్రాచలం ఆదివాసి సంక్షేమ పరిషత్ కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తూ ఘటనకు సంబంధించిన రమేష్ కమ్మ కులానికి చెందిన వ్యక్తి అతని అనుచరులు వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆదివాసీలు రాజకీయంగా ఎదగటం నేరమా?

*చర్ల, 19 ఏప్రిల్, ప్రజాజ్యోతి:*



ఆదివాసీలు రాజకీయంగా ఎదుగుతూ ఉంటే ఓర్వలేక చీకటి దాడులు, హత్యలకు పాల్పడితే ఆదివాసీ సమాజం చూస్తూ ఊరుకోదని తుడుం దెబ్బ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు తాటి.రామకృష్ణ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా కన్నాయిగూడెంలో ఆదివాసీ ఎంపిటీసీని గురువారం అర్ధరాత్రి కొందరు దుండగులు బందరాయితో కొట్టి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై చర్ల మండల కేంద్రంలో శుక్రవారం తాటి.రామకృష్ణ మాట్లాడుతూ దుండగుల దాడిలో మృతి చెందిన ఎంపిటిసి వర్స బాలకృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. హత్యకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదలకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు రాజకీయంగా, సామాజికంగా ఎదగడం నేరమా అని ప్రశ్నించారు. హత్య చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# స్టాటిక్ సర్వలెన్స్ టీం పనితీరును పరిశీలించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్



*భద్రాచలం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి*

రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఇతర రాష్ట్రాలతో సరిహద్దు కలిగి ఉన్న ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లను, ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గురువారం భద్రాచలం, కూనవరం రోడ్డులో ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వలెన్స్ బృందం పనితీరును భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తూ ఎవరైనా పట్టుబడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్రమ మద్యం, నగదు రవాణా గురించి ప్రజలకు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు దరఖాస్తుల ఆహ్వానం

*భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:*

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో జిల్లా యువజన జన క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో మే 01వ తేదీ నుండి 31వ తేదీ వరకు 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు జిల్లాలో ప్రాచుర్యం పొందిన క్రీడల్లో గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించబోయే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు (నాన్ రెసిడెన్షియల్ ) లకు గాను సీనియర్ క్రీడాకారులు, జాతీయస్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి శుక్రవారం ఎం పరంధామ రెడ్డి ప్రకటనలో తెలిపారు. సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు అయితే వారు సాధించిన ప్రగతికి సంబంధించిన ధ్రువపత్రాల కాపీలను కూడా దరఖాస్తు వెంట జత చేయాలని, ఒక్కొక్కరు ఏదేని ఒక్క క్రీడకు మాత్రమే శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా ఉండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించగలిగే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను జీ–19, జిల్లా యోజన క్రీడల కార్యాలయం, కలెక్టరేట్ నందు వ్యక్తిగతంగా ఏప్రిల్ 24వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలను జిల్లా యోజన క్రీడల కార్యాలయం నందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనం ఇవ్వాలి



**చర్ల, 19 ఏప్రిల్, ప్రజాజ్యోతి:**

ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి.సతీష్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో శుక్రవారం న్యూ డెమోక్రసీ అనుబంధ సంఘమైన అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇంచార్జ్ ఏపీవో సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముసలి.సతీష్ మాట్లాడుతూ మండుటెండలో కష్టపడి పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యా రన్నారు. రద్దు చేసిన అలవెన్స్ లను పునరుద్ధరించాలని, వారానికి ఒకసారి మస్టర్ల స్లిప్పులను ఇవ్వాలని కోరారు. పని ప్రదేశంలో మరణించిన కూలీలకు 40 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో ఉపాధి హామీ కూలీలకు టెంటు తాగునీరు మెడికల్ కిట్ వంటి సౌకర్యాలను కల్పించడంలోనూ, పనిముట్లు ఇవ్వడంలోనూ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తెలపాలన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్నందున పని ప్రదేశాలలో తాగునీరు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని కోరారు. కొలతలతో సంబంధం లేకుండా ఉపాధి కూలీలకు కనీస వేతన చట్టం ప్రకారం రోజుకు 750 రూపాయలు వేతనం ఇవ్వాలని, గ్రామాలలో సర్వే నిర్వహించి జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు నరసింహ, గగనం లక్ష్మీ, వనరాశి సారవ్వ, చింతల సమ్మక్క, వనరాశి సమ్మక్క, చింతల లక్ష్మి, రజిత, పెంటమ్మ, సావిత్రి, భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరగా చేపట్టాలి

# పార్లమెంటు పోలింగ్ కేంద్రాల ఉన్నచోట పనులు త్వరగా పూర్తి చేయాలి



**పాల్వంచ, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైన పాఠశాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పాల్వంచ ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి కోరారు. పాల్వంచలోని బొలోరుగూడం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల (మండలంలోని 49 పాఠశాలలు) ప్రధానోపాధ్యాయులు, ఐకెపి వి వోలు, అసిస్టెంట్ ఇంజనీర్లు తో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రధానంగా ఆయా పాఠశాలలో తరగతి గదుల మైనర్ మేజర్ పరమతులు అలాగే కరెంటు సదుపాయం విద్యార్థులకు సాగునీ తాగునీటి వసతి టాయిలెట్ల కల్పనకు నిధులు మంజూరు చేసేయడం జరిగిందని తెలిపారు మంజూరైన నిధులను ఆయా పాఠశాల పరిధిలో ఐకెపి కి చెందిన వివోలు ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు సహకారంతో పాఠశాలల్లో చక్కగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు అలాగే త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలకు గాను పోలి కేంద్రాలు ఉన్న పాఠశాలలో ఈ పనులను సత్వరమే ఎన్నికల నాటికి పూర్తి చేసి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏ శ్రీరామ్మూర్తి ఏ పిఎం రాంబాబు అమ్మ ఆదర్శ పాఠశాల ఏఈలు సరస్వతి యశస్విని ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభి రామయ్యకు... తల్లి సీతమ్మకు పవళింపు సేవ





**- భక్త పారవశ్యంతో తరించిన భక్తులు**

**అశ్వారావుపేట, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:**

పట్టాభి రామయ్య చూడచక్కని తల్లి సీతమ్మ కు శనివారం రాత్రి శ్రీ షిర్డీసాయి సేవా సమితి ఆధ్వర్యం లో భక్తులు భక్త పారవశ్యంతో పవళింపు సేవ నిర్వహించారు. స్వామి కళ్యాణం జరిగిన మూడో రోజు జరిపే ఈ పవళింపు సేవ కార్యక్రమం ఆద్యం తం శ్రీరామ మంత్రోచ్ఛరణ మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన ఉయ్యాలలో సీతమ్మ తల్లిని, స్వామివారిని అద్భు తంగా అలంకరించి పవళింపు చేశారు ఈ సమ యంలో స్వామివారికి 18 రకాల స్వీట్లు తొమ్మిది రకాల పండ్లతో పాటు బాదం కలిపిన పాలను నైవే ద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులు ప్రత్యేక హారతులతో స్వామిని ఆరాధించారు ఈ కార్యక్ర మంలో షిర్డీసాయి సేవాసమితి అధ్యక్షులు పంబి హరి, మల్లీశ్వరి, ముళ్ళపూడి సూరిబాబు, విమల శ్రీదేవి, కేతధనరాజు, సుమదేవి, కన్నెబోయిన రమాదేవి, కట్టా పార్వతి, స్వప్న, గౌరీ, పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు వితరణ

**చర్ల, 19 ఏప్రిల్, ప్రజాజ్యోతి:**

ఇంకా ఎన్ని ఇళ్ళు కాలితే, ఎన్ని కుటుంబాలు రోడ్డున పడితే చర్ల మండలంలో ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా.కౌశిక్ ప్రశ్నించారు. చర్ల మండలం లింగాపురం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మేడబత్తిని చిన్న నరసింహా రావు కుటుంబానికి శుక్రవారం పార్టీ చర్ల మండల కమిటీ తరఫున బియ్యం, దుస్తులు, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొండా కౌశిక్ మాట్లాడుతూ చర్ల మండలంలో ప్రతి ఏటా పదుల సంఖ్యలో అగ్నిప్రమాదాలు జరిగి కుటుంబాలు నిలువ నీడ లేక రోడ్డున పడుతున్నాయని, ఎంతో కష్టపడి సంపాదించుకున్న వస్తువులు, తిండి గింజలు అగ్నికి ఆహుతై దిక్కుతోచని స్థితిలో అలమటిస్తున్నారని అన్నారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు భద్రాచలం నుండి ఫైర్ ఇంజన్ వచ్చేలోగా జరగవలసిన నష్టం జరుగుతుందని, ఫైర్ ఇంజన్ కేవలం బూడిద కుప్పలను ఆర్పడానికి మాత్రమే వస్తున్నదని అన్నారు. తక్షణమే చర్ల మండలంలో ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాద



బాధితులను స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చిమిడి. సుజాత, మహిమూదా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలపై దాడికి కుట్ర పన్నిన వారిని శిక్షించాలి



**టేకులపల్లి, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై దాడికి కుట్ర పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నల్లమాసు రాజన్న, మాజీ సర్పంచ్ ఆలియా నాయక్ లు కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు పై దాడికి భారీ కుట్ర జరిగిందన్నారు.